# ఒకటే కోరికా.. నిన్ను చేరాలనీ..

**చిత్రం: దొంగలకు దొంగ (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: మైలవరపు గోపి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఒకటే కోరిక.. హా.. నిన్ను చేరాలనీ.. హ హా..
ఒడిలో కమ్మగా కరిగిపోవాలనీ.. హ హా
తరిగిపోవాలనీ..

ఒకటే కోరిక.. హా.. నిన్ను చేరాలనీ.. హ హా..
ఒడిలో కమ్మగా కరిగిపోవాలనీ.. హ హా
తరిగిపోవాలనీ..హ హా

**చరణం 1:**

కురులలో నీలికనులలో నా హృదయమే చిక్కెను..
నీ చూపులే, నను నిలువునా కౌగిలిస్తున్నవీ..
నా పెదవులే, నీ నామము కలవరిస్తున్నవీ..

హే.. కలలందు కనులందు కదలక నిలిచెను నీ సొగసూ..

ఒకటే కోరిక.. హే.. నిన్ను చేరాలనీ.. హె హే..
ఒడిలో కమ్మగా తరిగిపోవాలనీ.. హె హే
కరిగిపోవాలనీ.. హే హే

ఒకటే కోరిక.. హే.. నిన్ను చేరాలనీ.. హె హే..
ఒడిలో కమ్మగా తరిగిపోవాలనీ.. హె హే
కరిగిపోవాలనీ.. హే హే

**చరణం 2:**

చేతికి చేయి తగిలితే.. గుబులు పుడుతున్నదీ..
కొత్తగా నా వయసుకు దిగులు వేస్తున్నది..
చెక్కిట ఆ నొక్కులు ఆశపెడుతున్నవీ..
ఆ ఒంపులు మేనిబరువులు నను నిలువనీకున్నవీ..
ఆహాహహా..

అణువణువు ప్రతినిమిషం తొందర చేసెను నీకోసం..

ఒకటే కోరిక..హా.. నిన్ను చేరాలనీ.. హ హా..
ఒడిలో కమ్మగా తరిగిపోవాలనీ.. హ హా
కరిగిపోవాలనీ..